# మానవాళి యొక్క హృదయములు

## The Hearts of Mankind

**పాఠ్యోద్దేశము** : మన హృదయముల యొక్క స్థితిని బట్టి దేవుని వాక్యము పట్ల మానవాళి యొక్క విభిన్నమైన ప్రతిస్పందనలు ఎట్లు వుండునో చూపించుట.

**లేఖన భాగము** : మార్కు 4:1-29; మత్తయి 13:1-23; లూకా 8:4-15.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : సరస్సునకు దగ్గర, గలిలయ సముద్రము కావచ్చును, మార్కు 4:1,2.

**సందర్భము** : యేసు తన శిష్యులతో కలసి గలిలయ పరిచర్య యందు రాజ్యమును బోధించుచుండెను. లూకా 8:1-4. శ్రోతల జన సమూహము చాలా పెద్దదిగా నుండుటచే దోనె నుండి ఈ ఉపమానములను యేసు బోధించెనని మత్తయి లిఖించెను.

**సమయము** : అది యేసు పండ్రెండు మందిని యెంపిక చేసుకొని తన సువార్త ప్రకటించు బృందమును యేర్పరచుకొనిన తరువాత. ఈ సమయం నాటికి యేసు ఇశ్రాయేలు దేశము అంతటా బాగుగా ప్రతివానికి తెలసియుండెను మరియు పెద్ద జన సమూహములు ఆయనను వెంబడించిరి. మత్తయి 13:1-3.

**శ్రోతలు** : గలిలయులు మరియు ఇతరులు కలిసియున్న సామాన్య ప్రజలైన జనసమూహము. అయితే, యేసు తన శిష్యులను తన శ్రోతలుగా ఎంపిక చేసుకొనెను, మత్తయి 13:16,17. యేసు తన శిష్యులకు ప్రత్యేకమైన తర్ఫీదు నిచ్చెను.

**ఉద్దేశము** : యేసు తన శిష్యులకు ఆయన ఎందుకు ఉపమానముచే బోధించెనో వివరించెను. దేవుని రాజ్యము యొక్క మర్మములను నిజముగా నేర్చుకొనువారికి (శిష్యులు) బోధించుట ఆయన యొక్కఉద్దేశమై యున్నది, లూకా 8:10. ఇతర ప్రజల కొరకు, మత్తయి 13:11-17 చదువుము.

**యేసు వేసిన బంధము** (hook): యేసు తన శ్రోతలను బంధించవలెనని భావించిన ట్లయితే అది నిత్య రక్షణనొందు ప్రజలు మాత్రమే ఫలములు ఫలింతురని ఆయన చేసిన ప్రకటనయందు వుండెడిది. ఆ ప్రకటన అసలైన శ్రోతలను బంధించక పోయినట్లయిన, "నేను రక్షించబడితిని" అని నాకు తెలియును ఎందుచేతననగా పౌలు ఈలాగు చెప్పెను, "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీవలన కలిగినదికాదు, దేవుని వరమే" ఎఫెసీ. 2:8 అని ప్రకటించుటను కొనసాగించుచున్న నేటి దినములయందు ఉన్న అనేకమందిని గూర్చిన "మూడవ నేల" శ్రోతలను అది ఖచ్చితముగా బంధించును. వాస్తవమునకు, కొన్ని ఉపమానములు శ్రోతలను బంధించవలెనని యేసుచే రూపొందించబడలేదు. పరిసయ్యులు మరియు యూదా నాయకులు బహిరంగముగా ఆయనను సవాలు చేసినప్పుడు యేసు అత్యంత తరచుగా బంధించుటను ఉపమానముల యందు చేర్చెను.

## ఉపోద్ఘాతము

ఈ పాఠము కొర్కైన పాఠ్యాంశమునందు గల ఉపమానములను మనము పరిగణించకపోతే, సువార్తికులు మరియు బోధకులు మనలను శక్తిహీనులుగా తయారు చేయుదురు. దేవుని వాక్య రూపములో మనము కలిగియున్న రాజ్య విత్తనము యొక్క శక్తిని మనము అర్థము చేసుకొనుట ప్రాముఖ్యమైయున్నది. మనము వాక్యము యొక్క శక్తియందు విశ్వసించుటను తప్పక నేర్చుకొనవలెను మరియు మన సొంత సామర్థ్యములయందు కాదు, 2 కొరింథీ. 4:5-7 చూడుము. ఈ విత్తనమును కొందరు అంగీకరించరు. మరొక గుంపు ప్రజలువున్నారు, వీరు దేవుని వాక్యమును అంగీ కరింతురు కాని వారు పరిపక్వత చెందరు. అపొస్తలుడైన పౌలు రాజ్య విత్తనమును విత్తువారముగా మన పాత్రను గ్రహించుటకు సహాయము చేయుచున్నాడు.

> *అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులేగదా. ఒక్కొక్కరికి ప్రభువను గ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి. నేను నాటితిని, అపొల్లో నీళ్లుపోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే. కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనేగాని, నాటు వానిలోనైనను నీళ్లు పోయువానిలోనైనను ఏమియులేదు.* 1 కొరింథీ. 3:5-7

## పాఠము

> *మరియు ఆయన -ఒక మనుష్యుడు భూమిలో విత్తనముచల్లి, రాత్రింబగళ్లు నిద్రపోవుచు, మేల్కొనుచుండగా, వానికి తెలియనిరీతిగా ఆ విత్తనము మొలచి పెరిగినట్లే దేవుని రాజ్యమున్నది.* మార్కు 4:26,27

విత్తనము జీవము కలిగిన ఒక క్రొత్త మొక్కను మొలిపించుచుండగా విత్తనము లోపల యేమిజరుగుచున్నదో మనలో ఎంత మందికి తెలియును? సర్వసాధారణముగా దానిని గూర్చి ఎక్కువగా తెలియదు, కాని విత్తనము యొక్క రకమును బట్టి మొల కెత్తునట్లు దేవుడు చేయుచున్నాడు. వ్యవసాయదారులు విత్తనములను చల్లినప్పుడు వృద్ధిచెందు ప్రక్రియకు మరియు ముందు యేసు చెప్పబోవు ఉపమానము ననుసరించి దేవుని రాజ్యమునందలి ఆత్మీయ వృద్ధి

ప్రక్రియకు మధ్య సారూప్యత కలదు. దేవుని రాజ్యము యొక్క విత్తనము దేవుని వాక్యమైయున్నది (లూకా 8:11; మత్తయి 13:19). ఈ వాక్యము కొన్ని ప్రత్యేకమైన లక్షణములు గల వ్యక్తిచే స్వీకరించబడినప్పుడు, ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వములోను మరియు క్రియలోను వాక్యముయొక్క బోధలు పునరుత్పత్తి జరుగునట్లు జేయుటకు శక్తి కలిగియున్నది. అందుచేత, దేవుని రాజ్యము మనలో వున్నదని చెప్పవచ్చును (లూకా 17:20,21). విశ్వాసులైన క్రైస్తవులకు రాజ్యము అంతర్వ్యాప్తము మరియు శ్రేష్ఠమైనది. అది ఇక్కడ మనలో మరియు అక్కడ బయట ఉన్నది.

క్రైస్తవులు దేవుని జతపనివారను పాత్రను ఆనందించుచున్నారు. మనము నశించిన వారికి దేవుని వాక్యమును ప్రకటింతుము మరియు బోధించుటను కొనసాగింతుము మరియు వాక్యము పట్ల తమ విధేయతను కనుపరచుటచే స్పందించిన వారిని ప్రేమింతుము. విత్తువానిపైన వృద్ధిపరచు బాధ్యతయున్నదని మనము భావించ రాదు. దేవుని కృపచే విత్తగలుగు శక్తిని మనము కలిగియున్నాము,కాని మనము వృద్ధిపరచు శక్తిని కలిగియుండలేదు. అందుచేత, అది వ్యవసాయదారుని వలె వున్నది. అతను దేవునిచే విత్తనము మరియు విత్తుశక్తిని పొందియున్నాడు, కాని అతడు విత్తనమును మొలకెత్తునట్లు చేయలేడు. దేవుడు ఆ మర్మమును తనతోనే వుంచె కొనెను. విత్తనము వృద్ధిచెందుటను నిర్ణయించు ఒక ప్రాముఖ్యమైన కారకము నేల యొక్క రకమైయున్నది.

> *భూమి మొదట మొలకను తరువాత వెన్నును అటుతరువాత వెన్నులో ముదురు గింజలను తనంతటతానే పుట్టించును.* *మార్కు 4:28*

రాజ్య విత్తనమును విత్తువాడు ప్రత్యుత్పత్తిని నిర్ణయించు శక్తిని లేదా బాధ్యతను కలిగియుండలేక పోయినప్పటికీ, వాక్యమును విను ప్రతి వ్యక్తి ఈ రెండింటిని కొద్ది మొత్తంలో కలిగియున్నాడు. పాఠ్యాంశమునందు పేర్కొన్న లేఖనములనుండి విత్తు వానిని గూర్చిన ఉపమానమును జాగ్రత్తగా చదువుము. దేవుని వాక్యమును బోధించు వారికి మరియు సువార్తికులకు వాక్యము వినినప్పుడు ప్రత్యుత్తర మిచ్చు నాలుగు గుంపులను ఊహించవచ్చునని యేసు చెప్పెను. ఆ సంఖ్యను యేసు నిర్ణయించి యుంటుండగా, మనలో ప్రతివారు ఈ నాలుగులో ఒక దానియందు వుందుము.

## మొదటి గుంపు

> *వాడు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవ ప్రక్కనపడెను, పక్షులువచ్చి వాటిని మ్రింగివేసెను.* *మత్తయి 13:4*

ఈ ప్రజలు రాజ్య సువార్త విను అవకాశమును కలిగియున్నారు. వారియొక్క సమస్యయేమైయున్నదనగా, వారు గ్రహించలేదు (మత్తయి 13:19). వారు గ్రహించు శక్తిని కలిగియున్నారు, కాని అట్లుచేయుటకు జాగురత చూపలేదు అని మనము ఒక నిర్ణయమునకు రావలెను. అపొస్తలుడైన పౌలు మనకొక ఉదాహరణ నిచ్చెను (రోమా 10:16-21). వారు అట్లుచేసిరని లేఖనము చెప్పదు, కాని అది అట్లుకాని యెడల, వారు నాశనము కొరకై ముందుగా నిర్ణయింపబడినవారై యుందురు నాశనము కొరకు "ఉగ్రతపాత్రలు" సిద్ధము చేయబడినవని మనకు తెలియును, అయితే వారికి ఎంపిక చేసుకొను అవకాశము కలదు అని విశ్వసింతుము. వారు యేసును అంగీకరించుటకు నిర్ణయించుకొనగలరు మరియు మహిమ కొరకు సిద్ధము చేయబడిన "కరుణాపాత్రలు"గా కాగలరని మనము విశ్వసింతుము. దయచేసి రోమా 9:22,23 చదువుము. ఆ రెండు పాత్రలు ముందుగా నిర్ణయింపబడిన వాస్తవాలైయున్నవి. అయినప్పటికీ, పరిపక్వత చెందిన ప్రతిఒక్క వ్యక్తి నిర్ణయించుకొను శక్తిని కలిగి యున్నాడు. మనము ఇప్పుడు కలిగివున్న పాత్రను మనము ఎంపికచేసుకొని యున్నాము. మనము ఇప్పుడు వసించుచున్న పాత్రను మనము ఎంపిక చేసుకొని యున్నాము. దానిని విడచి పెట్టుటకును మనము ఎంచుకొనగలము.

మొదటినేలగా వుండుట ప్రజల యొక్క ఇష్టమైనప్పటికి, యేసు ప్రజలను మొదటినేల అని గుర్తించినట్లయితే వారు గ్రహించుటకు శక్తి లేకుండిరి, అప్పుడు సువార్త రక్షణ కలుగజేయుటకు దేవుని శక్తియైయున్నది (రోమా 1:16,17) అని చెప్ప బడదు, అందుచేత, తమ సొంత ఎంపికనుబట్టి ఎవరు యేమైయున్నారో ఆ నాలుగు గుంపుల ప్రజలను గూర్చి యేసు మాట్లాడుచుండెనని మనము ఒక నిర్ణయమునకు రావలెను. వేరొక మాటలలో చూచిన, వారు ఎంపికచేసుకొనిన తరువాత వారియొక్క స్థితిని ఆయన వివరించుచుండెను. ప్రతివ్యక్తి ఒక భాగము నుండి మరొక భాగమునకు మారు శక్తిని కలిగివున్నారని కూడా మనము నిర్ణయించుకొనవలెను. ఎందుకు మొదటి గుంపునందువున్న ప్రజలు రాజ్యసువార్తను గ్రహించలేదో యేసు చెప్పలేదు. వారి మనస్సులలో ఆత్మీయ సంగతులకంటే వేరైన వాటియందు దృష్టి కేంద్రీకరించిరి అని మనము ఖచ్చితముగా చెప్పవచ్చును (రోమా 1:18-20). అపొస్తలుడైన యోహాను చెప్పిన ప్రకారము ఈ ఇతర సంగతులు మూడు శీర్షికల క్రిందకు వచ్చును.

> *లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవుకావు అవి లోకసంబంధమైనవే.* *1 యోహాను 2:16*

మొదటి భాగమునందున్న ప్రజలు నాశనమునకు సిద్ధపరచిన, ఉగ్రతపాత్రయై యున్నారు. వారు వాక్యము విని, గ్రహించుటలో విఫలము చెంది మరియు అప్పుడు "దుష్టుడు" విత్తనమును ఎత్తుకొనిపోయిన తరువాత మాత్రమే అది వాస్తవమైయున్నది. ఈ ప్రపంచములో మానవుల మధ్య దుష్టుడు చురుకుగా పనిచేయుచున్నాడు (2 కొరింథీ. 4:3,4). సువార్త వినుటకు ఇష్టపడేంత వరకు "మొదటినేల"గా గుర్తించబడిన ప్రజలకు గ్రుడ్డితనము కలుగజేయు శక్తిని దుష్టుడు కలిగియున్నాడు. అయితే సాతానుడు లోకములో వున్న ప్రజలను నియంత్రించుటలో మాత్రమే

తృప్తి చెందుట లేదు. ఎవరు రెండు, మూడు మరియు నాలుగు నేలలైయున్నారో వారికి మరల గ్రుడ్డితనము కలుగజేయు శక్తిని సాతాను కలిగియున్నాడు.

## రెండవ గుంపు

*కొన్ని చాలా మన్నులేని రాతినేలను పడెను, అక్కడ మన్ను లోతుగా ఉండనందున అవి వెంటనే మొలిచెను. మత్తయి 13:5*

వారి యొక్క సమస్య యేసుచే ఈలాగు వివరించబడెను, "అయితే అతనిలో వేరులేనందున" (మత్తయి 13:21). వారు వాక్యమును విని, దానిని సంతోషముతో స్వీకరించిరి. అయితే, వాక్యము నిమిత్తము శ్రమయైనను, హింసయైనను కలుగగానే, వారు తొలగిపోవుదురు (హెబ్రీ 10:32-39). వారు ఆత్మీయవృద్ధి పొందు కార్యక్రమ ములో తమ పేరులను నమోదు చేసుకొనుటకు ఆశ పడలేదు (యాకోబు 1:2-4).

వారు బలహీనమైన శీలమును కలిగియున్నారు, కాని మరొక్కసారి మనము ఈవిధముగా తీర్మానించవచ్చును, బలహీనమైన శీలమును కలిగివున్న ప్రజలు వారు విశ్వాసమునందు నిలచివుండవలెనని ఆశపడినట్లయిన వారు విశ్వాసమునందు నిలచియుండగలరు. అయితే, దేవుని కుమారులుగా వుండుటకు వారు సృజించబడి యుండిరి గనుక, ఆత్మీయాభివృద్ధిని వారి లక్ష్యముగా చేసుకొనవలెను. రోమా 5:1-5 చూడుము. ముందుగానే నిర్ణయించెనను బోధకు సంబంధించి మొదటి గుంపుకు చేసినట్టుగానే అదే నియమము ఇక్కడను వర్తించును. వారు తమ శీలమును మరియు వ్యక్తిత్వమును మెరుగుపరచుకొనునట్లు ఎంపికచేసుకొను శక్తిని మరియు "కరుణా పాత్రలుగా" కొనసాగు శక్తిని కలిగియున్నారు. అయితే, వారు అట్లు చేసినప్పుడు వారు ఇక యెంత మాత్రమును రెండవనేలగా వర్గీకరించబడరు.

ఈ ప్రజల స్థితిని బాగుగా వివరించుటకు యేసు ఉపయోగించిన పదము "తాత్కాలికము." ఈ సంగతిని గూర్చియే మరొక పదముల సముదాయము ఈలాగు వివరించుచున్నది, "నాకు యేమికావలెనో అది కావలెను, ఎప్పుడు కావలయునో అప్పుడు కావలెను." ప్రజలు ఇటువంటి బలహీనమైన వ్యక్తిత్వమును బట్టి ప్రతి వ్యాపార ప్రకటనకు ఎర అగుచున్నారు. తమ యొక్క తక్షణ కోరికలకు సంబంధించిన దేనినయినను వారు అంగీకరింతురు. అది ఎంత ఖరీదు చేయుచున్నదో లెక్కించరు.

వాహన విక్రయదారుడు వారికి మెరుపులు మెరయు, నిగనిగలాడు క్రొత్తకారును చూపించును. వారు ఎంతో ఆనందముతో దానిని అంగీకరింతురు. వారు తమ యొక్క ఆర్థిక స్థితిని మరియు వారు కృషించిపోయిన తరువాత కూడా కొనసాగు పెద్ద మొత్తంలోని చెల్లింపు పరిగణనలోనికి తీసుకొనినట్లయిన, వారు వాహన విక్రయ దారుని యొక్క "ప్రలోభపెట్టు మాటలకు" అంత త్వరగా స్పందించి యుండెడివారు కాదు. వారు కొనియుండెడివారు కాదు. అయితే, వారు ఒకే ఒక్క దృశ్యమును చూచిరి, అది యేకైక రూపమైయున్నది, వారికి అది క్రొత్త కారైయున్నది. వారికి కావలసినది అదే మరియు దానినే వారు ఆనందముతో అంగీకరించిరి. మరొక దృశ్యము యేమైయున్నదనగా, నాలుగు సంవత్సరములు అయిన తరువాత కూడా పాతదైపోయిన కారునకు వారు కడుచూవున్న చెల్లింపు అంగీకరించదగినదికాదు. ఆరంభములోనే మనము ఎంపిక చేసుకొనువాటి యొక్క అంతమును చూచుటను మన అలవాటుగా చేసుకొనవలసిన వారమైయున్నాము.

ఇట్టిరీతిగానే రాతినేలపైనున్నవారు రాజ్య సువార్తను అంగీకరించిరి. వారు కేవలము ఆశీర్వాదములను మరియు ప్రతిఫలముగా వచ్చు వాటినే చూచిరి. దేవుని కుమారులుగా తమ్ము తాము వృద్ధి పరచుకొనుటలోని విలువను వారు లెక్కించలేదు. అది నీతికొరకై శ్రమలతో కూడియుండవచ్చునని వారు పరిగణించలేదు. దేవుని కుమారులుగా మనలను మనము వృద్ధిపరచుకొనుటకు ఎట్లు శ్రమలు అవసరమై యున్నవో వారు ఆలోచించరు. వారు దేవుని కుమారులుగా అగు అవకాశమును ఆనందముతో అంగీకరించిరి. వారు వెలను లెక్కించి యుండి నట్లయిన, వారు ఎన్నడూ క్రైస్తవులుగా అయివుండకపోదురేమో. హెబ్రీ. 12:3-13 చూడుము. తాత్కాలి కమైన వాటిని చూచు ఒకవ్యక్తి మొత్తము దృశ్యమును చూడడు. అందును బట్టి, జీవితములోని తక్కువ విలువలను వారు ఎంపిక చేసుకొందురు. ఆనందమునకు ముందు విజయము యొక్క బాధను వారు లెక్కించరు. వారి సమస్య పరిష్కారమునకు కొంత సమయము పట్టును మరియు అంతమునందలి దృశ్యమును చూచుటకు కృషి చేయవలెను. యేసు అది చేయమని చెప్పాడు కాబట్టి ఆ శక్తి మనలోనే ఉందని మనం ఎరగాలి. లూకా 14:25-33 చూడుము.

## మూడవ గుంపు

*కొన్ని ముండ్లపొదలలో పడెను, ముండ్లపొదలు ఎదిగి వాటిని అణచివేసెను. మత్తయి 13:7*

ఈ ప్రజలు రాజ్యసువార్తను వినిరి మరియు దానిని అంగీకరించిరి. నేడు ప్రపంచమందు రూపొందిన మతపరమైన ప్రజల గుంపునుగూర్చి మనము ఇప్పుడు ఆలోచించుచున్నాము. వారు ఇప్పటికీ "సంఘమునకు వెళ్ళివచ్చు" ప్రజలైయున్నారు. వారు తమ పూర్వపు స్థితిని మరచిపోయివుండవచ్చును.

*ఇది ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి, గ్రుడ్డువాడును దూరదృష్టిలేని వాడునగును. 2 పేతురు 1:9*

దేవుని వాక్యము ఆత్మీయ సంగతులను గూర్చి మాట్లాడుచున్నది. దేవుని రాజ్యముకంటే

ఎక్కువగా మరియు పైగా ఈ లోకమునందు వున్న సంపదలను మరియు సాధించవలసిన వాటిని గూర్చి శ్రద్ధ వహించు ప్రజలు దుష్టుడు దాడి చేయునట్లు తమ్మును తాము సిద్ధము చేసుకొనుచున్నారు. భూ సంబంధమైన సంపదలపై కోరికను కలిగివున్న ఒకని హృదయంలో దేవుని వాక్యము ఫలమును ఫలింప జేయలేదని దుష్టునికి తెలుసు. ఈ యుగ సంబంధమైన వేదనలు మరియు మోసకరమైన సంపదలు వాక్యము నిలువకుండ ఉక్కిరి బిక్కిరి చేయును. ఒకసారి ఫలవంతులుగానున్న క్రైస్తవులు నిష్ఫలులగుదురు (మత్తయి 13:22). యేసు యొక్క గుణలక్షణముల యందు నిలచియుండుటను మానుకొందురు. వారు ఇక ఎంత మాత్రమును ఈలోకమునందు ఉప్పు మరియు వెలుగుకారు. వారు మార వచ్చును కాని భౌతికసంబంధమైన సంగతులకంటె ఆత్మ సంబంధమైన సంగతుల యందు ఆసక్తిని చూపవలెను. వారు ఈ కాలము కంటె నిత్యత్వమునందు మరింత ఆసక్తిని చూపవలసిన అవసరతవున్నది. వారియొక్క ధన సంపదలను భద్రతకు ఒక ఆధారముగా వాడుట కంటే ఒక సాధనముగా వాడవలసిన అవసరతవున్నది. 1 తిమోతి 6:17-19 చూడుము.

మనలను మనము పరీక్షించుకొనుట ద్వారా మనము మూడవ నేలకు చెందిన వారమని గుర్తించినట్లయితే, మనము తప్పక మారుమనస్సు నొందవలెను. "స్వ పరీక్ష" చేసుకొనుట అను గొప్ప ఆస్తిని దేవుడు మనకు ఇచ్చెను. ఆయన మనకు మన స్వచిత్తమునుబట్టి ప్రవర్తించుటను కూడా ఇచ్చెను. 2 కొరింథీ. 13:5-8 చదువుము. మనము ప్రభువు యొక్క నిశ్చితాభిప్రాయమును వాస్తవరూపము దాల్చునట్లు ఉపయోగించవలసిన అవసరతయున్నది. అది యేమిటనగా, మూడవ నేలయందు వున్న క్రైస్తవులు జీవితము యొక్క నిజమైన విలువ నొందుటకు చేరునట్లు ప్రభువు యొక్క కొలమానములను ఉపయోగించవలెను (2 కొరింథీ. 5:12). ఈ క్రింది ప్రశ్నలన్నింటికి దైవసంబంధమైన జవాబు వారికి కావలయును.

*క్రైస్తవులకు చెందునదేమి మరియు దేవునికి చెందునదేమి?*
*లూకా 16:10-12 చూడుము.*

*ధనమును గూర్చి ప్రభువు నిర్వచనము ఏమి?* *యాకోబు 2:5 చూడుము.*

*అందమయిన స్త్రీని గూర్చి ప్రభువు చెప్పిన వివరణ ఏమి?* *1 తిమోతి 2:9,20.*

*పాపమనగా నేమి?* *రోమా 14:23; యాకోబు 4:17; 1 యోహాను 3:4.*

*జీవనియమమనగా నేమి?* *యోహాను 1:3-5.*

మూడవ నేలయందు వున్న కొందరు మార్పునొందలేరు. హెబ్రీ 6:4-6చూడుము. వారు వినియున్నప్పటికీ వారు మార్పునొందలేరు. నాల్గవ నేల నుండి క్రింది సంఖ్య నేలలకు దిగజారి పోయిన క్రైస్తవుని మరల నాల్గవ గుంపునకు హెచ్చించుట మరింత కష్టతరమైయున్నది. 2 పేతురు 2:20-22. వారు చేయగలరు కాని వారు మారుమనస్సు పొందవలెను. సంగతులు అలాగే ఉంటే అక్కడ మార్పు ఉండదు. ప్రతి క్రైస్తవుడు "దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకోవలెను". అయినప్పటికీ, కేవలము నాల్గవ నేల అయియున్నవారు మాత్రమే కొనసాగించు విశ్వాసమును కలిగియున్నారు (ఎఫెసీ. 6:10-19).

## నాల్గవ గుంపు

*కొన్ని మంచి నేలను పడి, ఒకటి నూరంతలుగాను, ఒకటి అరువదంతలు గాను, ఒకటి ముప్పదంతలు గాను ఫలించెను.* *మత్తయి 13:8*

రాజ్యము యొక్క విత్తనము దేవుని వాక్యమై యున్నది, కాని దేవునికి కావలసినది విత్తనముకాదు, ఆయనకు ఫలము కావలయును. దేవునికొరకు ఫలమును ఫలించుటకు మూడు సంగతులు అందుబాటులో నుండవలెను: మంచివిత్తనము, విత్తువాడు మరియు మంచినేల. దేవుని వాక్యము మంచి విత్తనమై యున్నదని మనము విశ్వసింతుము. క్రైస్తవులు విత్తనములు విత్తువారైయున్నారు. మనము మంచి నేలలుకాని మూడు రకములైన వాటిని గురించి ఆలోచనచేసితిమి. విత్తనములోనైనను లేదా విత్తువానిలోనైనను యే లోపములేదు, సమస్య మానవుల హృదయాలతో వున్నది.

మనము ఇప్పుడు సమాధానము చెప్పవలసిన ప్రశ్నయేమిటనగా, "యే రకమైన హృదయాలు మంచినేలను తయారుచేయును?" మొదటిది, దేవునికొరకు ఫలములను ఫలించు ప్రజలందరు మంచినేలగా ఉండుటకు ఎన్నుకొందురు (యోహాను 7:17). దేవుడు అందరు రక్షించబడవలెనని ఆశించి నట్లయిన, అప్పుడు అందరు మంచినేలగా నుందురు మరియు రక్షించబడియుందురు. 1 తిమోతి 2:4 మరియు 2 పేతురు 3:9 చదువుము. దేవుడు తన వాక్యమును విత్తనముగానిచ్చెను. అందుచేత మన రక్షణను మనము "కాపాడుకొందుము" (ఫిలిప్పీ 2:12). "కాపాడుకొనుట" అనుపదము విశ్వాసమును గూర్చి 2:14-26 నందు యాకోబు ఇచ్చిన నిర్వచనమును మనము పరిగణించినప్పుడు ఎఫెసీ 2:8తో విభేదించుటలేదు. యాకోబు సంపూర్ణమైన విశ్వాసమును గూర్చి మాట్లాడెను. అబ్రాహాము తన విశ్వాసమును ప్రదర్శించిన తరువాత, అతని విశ్వాసము అతనిలో భాగమయినది. అతని విశ్వాసం "ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి, విశ్వాసము వలన బలమునొందెను" రోమా 4:21.

రెండవది, మంచినేలగా నుండుటకు, వాక్యమును ఒకడు తప్పక విని, గ్రహించవలెను. మనకు అర్థముకాని సంగతులయందు మనము విశ్వాసముంచము. ఇట్టి రీతి గానే దేవుడు మానవుల యొక్క నేర్చుకొను ప్రక్రియను సృష్టించెను. దేవుని యొక్క వాక్యము నుండి బోధించబడుచున్న విషయము మనలో వున్న ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సహజకోరికలను

ఎట్లు తృప్తిపరచునో మనము అర్థము చేసు కొనవలెను. అప్పుడే అది మనకు మంచివార్తయై యుండును. ఆ స్థానమునందు మనము విశ్వాసమును కలిగియుందుము. దాని యందు నిరీక్షణ కలిగియుండుటయే విశ్వాసము యొక్క నిర్వచనము (హెబ్రీ. 11:1). మనకు బోధించ బడునది మనలో ఎంతో కొంత క్రియను చేయునని మనము ఆశించు చున్నాము. అందుచేత, విను దానిని తప్పక అర్థము చేసుకొనవలెను. నాల్గవ నేల అర్థము చేసుకొనును (గ్రహించును), మొదటి నేల గ్రహించలేదు.

హింసలు, బాధలు వచ్చినప్పుడు మనము ఓర్పుకలిగియుండవలెను. మనము ఆత్మ సంబంధమైన వృద్ధిపై మరియు నిత్యత్వ సంగతులపై యేర్పరచుకొనిన మన లక్ష్యమును కాపాడుకొనవలెను. ఎందుచేతననగా భద్రత మరియు మహిమ కొరకైన మన నిరీక్షణ అక్కడ వున్నది. ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు క్రైస్తవుల యందు రాజ్యవిత్తనము దేవుని కొరకై ఫలమును ఫలించును.

*మంచినేలను విత్తబడినవాడు వాక్యము విని గ్రహించువాడు, అట్టివారు సఫలులై యొకడు నూరంతలుగాను ఒకడు అరువదంతలుగాను ఒకడు ముప్పదంతలుగాను ఫలించుననెను.*

*మత్తయి 13:23*

విత్తనములను విత్తువారిని మనము ఎక్కడ కనుగొందుము? నాల్గవ నేల యందు విత్తనములను విత్తువారు అనేకులు కలరు. మొదటి భాగమునందలి మొదటి పాఠము పఠనము నుండి దేవునిరాజ్యము ఇశ్రాయేలు యొద్ద నుండి తొలగింపబడి, దేవుని కొరకు ఫలిమిచ్చు జనులకియ్యబడునని యూదా నాయకత్వమునకు ఎట్లు యేసు చెప్పినది మనము గుర్తుంచు కొనవలెను (మత్తయి 21:43). ఆ ఫలమును స్వీకరించుటకు మరియు దేవుని ఇంటికి మనలను తోడుకొని వెళ్లుటకు యేసు తిరిగి వచ్చుచున్నాడు. కేవలము నాల్గవ నేల ప్రజలు దేవుడుఆశించిన ఫలమును ఇప్పుడు ఫలించుచున్నారు. అది మనలో వుండి వృద్ధి చెందుచుండిన దేవుని రాజ్యమైయున్నది. దేవుని యొక్క చిత్తమును చేయుటచే మనము దేవునిని ఎరుగుచూ నుంటిమి (యోహాను 17:3). ఆయన ఆలోచించు రీతిగానే మనము ఆలోచించుటకు నేర్చు కొనుచునుంటిమి. ఆయన అనుభూతి పొందురీతిగానే మనమును అనుభూతి నొందుటకు నేర్చుకొనుచు నుంటిమి. యేసు నడచిన రీతిగానే మనము నడచుటకు నేర్చుకొనుచు నుంటిమి (1 యోహాను 2:6). మనము క్రీస్తునందు దేవుని రాజ్యములోనికి సాంఘీకీ కరించబడుచున్నాము (ప్రతిష్టించబడుచున్నాము). అందుచేత, మనకు నిత్య జీవమున్నది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. పునరుత్పత్తి చేయుటకు విత్తన సామర్థ్యము యొక్క మర్మమును ఎవరు కలిగియున్నారు?
2. మన పాఠమునందు వున్న ఉపమానములను అర్థము చేసుకొనుట ఎందుకు సువార్తికునికి ప్రాముఖ్యమైయున్నది?
3. దేవుని కొరకు అనేక మంది కుమారులను సంపాదించు ప్రక్రియలో, దేవుని పాత్ర ఏది మరియు మానవుని పాత్ర ఏది?
4. విత్తువానిని గూర్చిన ఉపమానమునందు పేర్కొన్న ప్రజల యొక్క నాలుగు గుంపులను పేర్కొనుము?
5. ఎందుకు మనము అతడు లేదా ఆమె ఆశించు గుంపులోనే వుండగలుగు ఎంపిక చేసుకొను శక్తి ఒకవ్యక్తి కలిగివున్నాడని నమ్మవలెను?
6. మొదటి గుంపునందు వున్న ప్రజలయొక్క సమస్య ఏమైయున్నది?
7. ఎందుకు మొదటి గుంపు "ఉగ్రతా పాత్రలు"గా వర్గీకరించబడెను?
8. రెండవగుంపు నందువున్న ప్రజలయొక్క స్థితిని వర్ణించు సరియైన పదము యేమైయున్నది?
9. ఎందుకు రెండవగుంపు రాజ్యమును ఆనందముతో అంగీకరించిరి?
10. రెండవ గుంపు తమ సమస్యను సరిదిద్దుకొనుటకు యేమి చెయ్యవలెను?
11. ఎట్లు మూడవగుంపు ఫలములు ఫలించని స్థితిలోనికి వెళ్లి పోయెను?
12. మంచి నేల కలిగియుండుటకు వుండవలసిన మూడు సంగతులుయేమి?